# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 18 జూన్, 2025 | పేజీలు :08



వివరాలు మెయిన్‌లో...

# పవిత్ర తీరం ప్రమాదాల నిలయం

తెలంగాణలోని బాసర జ్ఞాన సరస్వతి ఆలయం,ప్రసిద్ధ పుణ్యక్షేత్రం,ఇక్కడ అక్షరాభ్యాసం కోసం వేలాది మంది భక్తులు వస్తారు. ఆలయ దర్శనానికి ముందు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించడం ఆనవాయితీ. అయితే, ఈ పవిత్ర తీరం ఇటీవల ప్రమాదాలకు నిలయంగా మారింది. గోదావరిలో స్నానాలు చేస్తుండగా పలువురు భక్తులు,ముఖ్యంగా యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు.

# దశాబ్దాల కృషికి పద్మశ్రీ గౌరవం

### మంద కృష్ణ మాదిగకు పెర్క శ్యామ్ సన్మానం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఇటీవల అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు అందుకున్న ప్రముఖ సంఘ సంస్కర్త,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకుడు పెర్క శ్యామ్ మంగళ వారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నిస్వార్థ సేవకు,నిరంతర పోరాటానికి ప్రతీకఅని,సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన అంకితభావం,దృఢ సంకల్పం అందరికీ ఆదర్శప్రాయమని,పద్మశ్రీ పురస్కారం ఆయన చేసిన కృషికి,త్యాగాలకు తగిన గుర్తింపు అని కొనియాడారు.భవిష్యత్తులో కూడా ఆయన స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం తాము కృషి చేస్తామని పెర్క శ్యామ్ పునరుద్ఘాటించారు.ఈ అవార్డు కేవలం మంద కృష్ణ మాదిగ కు మాత్రమే కాదని,దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన లక్షలాది మంది మాదిగ ప్రజలకు దక్కిన గుర్తింపు అని ఆయన పేర్కొన్నారు.

### రైతుల ఖాతాలలో పంట పెట్టుబడి

# నిధులు జమ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** వ్యవసాయాన్ని పండగలా మారుస్తూ రైతులకుబాసటగా నిలువాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుభరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. వానకాలం 2025 కు సంబంధించి పంట పెట్టుబడి సాయం కింద జిల్లాలో 298472 మంది రైతులకు రూ. 326. 03 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందన్నారు. రైతుల బ్యాంకు ఖాతాల వివరాలను వ్యవసాయ విస్తీర్ణాధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేశారన్నారు. జిల్లాలో 212172 మంది రైతుల ఖాతాలలో రూ.160.72 కోట్ల నిధులు జమ అయ్యాయ్నారు. రైతులకు కూడా ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. కాగా ఇచ్చిన హామీ మేరకు వానకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం రైతుల్లో హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి.




# బడిబాట



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూర్, దుబ్బపల్లి, చామన్‌పల్లి, నగునూర్ గ్రామాల బడిబాట కార్యక్రమాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా అన్ని పాఠశాలలోని కొత్తగా చేరిన విధ్యార్థులు దాదాపు వంద మందికి స్వయంగా స్కూల్ బ్యాగులు అందజేశారు. పాఠశాలల్లోని విధ్యార్థులందరూ దాదాపు 5 వందల మందికి నోట్‌బుక్స్ అందజేశారు. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి వాతావరణం, బోధన వేరే దగ్గర ఉండదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విధ్యార్థులు గర్వంగా చెప్పుకోవాలని స్వాతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశాభివృద్దిలో పాలుపంచుకున్న వారు దాదాపు అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించిన వారేనని గుర్తుచేశారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాలను (మొదటిపేజీ తరువాయి)

# రహదారి విస్తరణ పనులు పరిశీలించిన ఎస్పి

ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. భక్తుల రాకపోకలు అధికంగా ఉండే ఈ మార్గంలో పనుల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు చేపట్టగా ..ఈ క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ మహేష్ బి. గితే మంగళవారం విస్త



రణ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. విధుల్లో నిమగ్నమైన పోలీసు సిబ్బందితో మాట్లాడి, వారికి తగు సూచనలు చేశారు.పనులు పూర్తయ్యే వరకు భద్రత దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవా లని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన సంద ర్భంగా పలువురు పోలీసు ఉన్నతాధికారులు ఆయ నతో ఉన్నారు.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : జిల్లాలోని అన్నదా తలకు రైతు భరోసా కింద రెండు రోజుల్లో రూ. 43 కోట్లకు పైగా డబ్బులు రైతుల బ్యాంక్ ఖా తాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్ సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ రోజు వరకు జిల్లాలోని 13 మండ లాల పరిధిలోని 76,974 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.43,22,42,859 డబ్బులు జమ అయ్యాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బడిబాట

(మొదటి పేజీ తరువాయి)

పొందుతూ రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. చర్లభూత్కూర్, దుబ్బపల్లి, చామన్‌పల్లి, నగునూర్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగానే ఉందని, స్థానిక నాయ కుల సహకారంతో పాటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగానే ఉందని, స్థానిక నాయకుల సహ కారంతో పాటు ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యా యుల సహకారం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం కోసం ఇతర సౌకర్యాల కోసం ప్రధానోపాధ్యా యులు సుడా చైర్మన్‌కు విజ్ఞాపన పత్రాలు అందజే శారు. సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభిం చడానికి కృషి చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. చర్ల భూత్కూర్ పాఠశాలలో ఈజీఎస్ నిధులతో నూతన ప్రహరీ గోడ, గేటు నిర్మాణ పనులకు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమాలలో ఎంఈవో రవీందర్, ఎంపిడివో సంజీవ రావు, ఎంపిడివో సాయిని తిరు పతి, పెంచాల లక్ష్మణ్ రావు, నరేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, అల్వాల శ్రీకాంత్, అల్వాల ప్రశాంత్, జగ్గని కనకయ్య, బుర్ర గంగయ్య, దీకొండ గంగయ్య, రాజు, తాండ్ర లక్ష్మణ్, శేఖర్, రాజేష్ కన్నా, ఉపా ధ్యాయులు బోధన సిబ్బంది తదితరులున్నారు.

## ముగ్గురు జులాయిల బైండోవర్

ప్రజాపక్షం/కొత్తపల్లి:కరీంనగర్ రూరల్ మండ లంలోని ఎలబోతారం గ్రామంలో రాత్రి సమ యంలో తిరుగుతూ గొడవలు పడుతూ ప్రజా శాంతి భంగం కలిగిస్తున్న ముగ్గురు యువకులను ఇకపై ఎలాంటి చట్ట వ్యతిరేక చర్య చేపట్టకుండా ముందస్తుగా తహసీల్దార్ ముందు హాజరుపరిచి బైండోవర్ చేసినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఒక వేళ చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టితే లక్ష రూపా యలు, 6 నెలల జైలు శిక్ష విధించేట్లుగా పూచీక త్తుపై బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఇకపై గ్రామా లలో జులాయిగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగేటట్లు ప్రవర్తించే యువకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదం డ్రులు సైతం తమ పిల్లలపై రాత్రి సమయంలో ఎటు తిరుగుతున్నారన్న దానిపై నిఘా ఉంచాలని, చెడు అలవాట్లకు బానిసలుగా కాకుండా తమ పిల్ల లను చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆటపాటలతో అంగన్‌వాడీ విద్య

ప్రజాపక్షం/గొల్లపల్లి : అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాట లతో పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తున్నామని ,చిన్నా రులను కేంద్రాలకు పంపించాలని ,అంగన్వాడి సూప ర్వైజర్లు జానకి, జ్యోతి తల్లులకు సూచించారు.అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ,జగి త్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోఇబ్రహీం నగర్ సెక్టర్ పరిధిలోని నంది పల్లె ,ఇబ్రహీం నగర్ ,గొల్లపల్లి సెక్టర్ పరిధిలోని లక్ష్మీ పూర్ ,గోవిందుపల్లి గ్రామాల్లో సూపర్వై జర్లు జానకి ,జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగ న్వాడి కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిం చారు.సూపర్వైజర్లు జానకి ,జ్యోతి మాట్లాడుతూ అంగ న్వాడి కేంద్రాల్లో ప్రైవేట్ బడులకు ధీటుగా పూర్వ ప్రాథ మిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్ల లకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకతను ప్రోత్సహిం చడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సరోజన,పద్మ ,స్వప్న ,రజిత ప్రధా నోపాధ్యాయులు పూర్ణచందర్ ,రమేష్ ,ఆశా కార్యక ర్తలు ,ఆయాలు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు బసంత్‌నగర్‌లో లోకల్ కోర్టు

ప్రజాపక్షం/పాలకుర్తి : రామగుండం సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్తు వినియోగదారులకు సంబంధించి విద్యుత్తు వినియోగదారుల లోకల్ కోర్టును బుధవారం ఉదయం 1030 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్న గర్ సెక్షన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు రామ గుండం అసిస్టెంటు డివిజనల్ ఇంజనీర్ ఈ.రమేష్ తెలిపారు. వరంగల్‌లోని కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రె స్సల్ ఫోరమ్ చైర్మన్ ఎన్.వి.వేణుగోపాలచారి ఆధ్వ ర్యంలో నిర్వహించే ఈ లోకల్ కోర్టులో వినియోగదా రులు విద్యుత్తు బిల్లుల్లో హెచ్చు తగ్గులు, విద్యుత్తు సర ఫరాలో ఏమైన సమస్యలుంటే ఫిర్యాదు చేసుకోవచ్చని వాటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. రామగుండం సబ్ డివిజన్ పరిధిలోని రామగుండం, అంతర్గాం, బసంత్‌నగర్, మేడిపల్లి, ఎన్‌టిపిసి సెక్షన్ల పరిధిలోని విద్యుత్తు వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బద్ది పోచమ్మ బోనాలు..



ప్రజాపక్షం/ వేములవాడ : వేములవాడ శ్రీ రాజరాజే శ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలా డింది. సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు, మంగ ళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకునేం దుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవడంతో ఆలయం పరిసరాల్లో క్యూలైన్లు కిక్కిరిసి పోయాయి.

## భూ భారతితో సమస్యలకు చెక్..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :భూమి పత్రాలు,ధరణి పో ర్టలతో వచ్చిన సమస్యలకు చెక్ చేపట్టవచ్చునని అని కాంగ్రెస్ నాయకులు,రెవిన్యూ అధికారులు తెలిపారు. ఏ సమస్యలు వచ్చిన రెవిన్యూ అధికారులను సంప్ర దించాలని చెప్పారు.రెవిన్యూ సదస్సులు రోజుల వారిగా అన్ని గ్రామాలలో జరుగుతున్నాయని విని యోగించుకోవాలని కోరారు.

## తహసీల్దార్ ఎదుట ట్రాక్టర్ డ్రైవర్, యజమాని బైండోవర్

ప్రజాపక్షం/కొత్తపల్లి:అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌ను పోలీసులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. కరీంనగర్ రూరల్ సిఐ నిరం జన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గతంలో చెప్పిన ట్లుగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో అక్రమంగా వా గు నుంచి ఇసుకను తరలిస్తూ పట్టుబడ్డ చేగుర్తి గ్రామాని కి చెందిన చామనపెల్లి నరేష్ కుమార్‌ను తహసీల్దార్ ముందు బైండోవర్ చేయగా ఒక లక్ష రూపాయలు జరి మానా, లేని పక్షంలో 6 నెలల జైలు శిక్ష విధించేట్లుగా పూ చీకత్తు విధించారని గుర్తు చేశారు. మళ్లీ సోమవారం దొంగతనంగా ఇసుక తరలిస్తూ అట్టి వ్యక్తి పట్టుబడగా అతనిపైచర్యతీసుకొనుటకు తహసీల్దార్ ముందు హాజ రు పరిచామని, ఇసుక ట్రాక్టర్ నడుపుతూ దొరికిన చే గుర్తి గ్రామానికి చెందిన డ్రైవర్ గాండ్ల సంపత్ కుమార్ ముందు లక్షరూపాయలు, లేదా6నెలలజైలు శిక్షకు పూ చీకత్తుపై బైండోవర్‌చేసినట్లు సిఐనిరంజన్‌రెడ్డి తెలిపారు.

## గురుకులంలో ప్రవేశాలు..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :రాజన్నసిరిసిల్లా ఎల్లారెడ్డి పేట మండల జ్యోతిబాపులే డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని ఇంటర్ 2025 వార్షిక సంవ త్సరం,సప్లమెంటరీలో అర్హత సాధించిన అభ్యర్థులు ప్రి న్సిపల్ వీర ప్రభాకర్‌రెడ్డి మీడియాతో తెలిపారు.కళాశా లకు కావాల్సిన ధృవపత్రాలతో హాజరుకావాలని అడ్మి షన్లు ప్రారంభ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. దోస్త్ అప్లికేషన్ ద్వారా కూడ అప్లై చేసుకోవచ్చని అన్నారు. బీఎస్సీ, ఎంపీఎస్, ఎంపీసీయస్, బీకాం కంప్యూటర్, బీఏ కోర్సులలో చేరవచ్చునని చెప్పారు .టీసీ ,కుల, ఆదాయ,టీసీ,మెమో తప్పనిసరిగా ఉండాలన్నారు.

## కేబినెట్‌లోకి మున్నూరు కాపులకు స్థానం కల్పించాలి

ప్రజాపక్షం / మల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర కాబినేట్లోకి వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ఆది శ్రీనివాస్ కు చోటు కల్పించాలని మున్నూరు కాపు సంఘం జిల్లా నాయ కుడు గాజుల రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళ వారం విలేకరులతో మాట్లాడుతూ మంత్రివర్గ విస్తర ణలో మున్నూరు కాపులకు స్థానం కల్పించకపోవడంతో తీవ్రంగా అన్యాయం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ము న్నూరు కాపు వర్గీయులు అధిక సంఖ్యలో ఉన్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మున్నూరు కాపులకు మంత్రివర్గంలో ఆది శ్రీనివాస్ కు చోటు కల్పించి గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మాజీ ఎమ్మెల్యేల విగ్రహాలు ఏర్పాటు చేయాలని వినతి



ప్రజాపక్షం / మల్లాపూర్ : దివంగత మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు, కొమిరెడ్డి జ్యోతక్క విగ్రహాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాసిల్దార్ రమేష్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఎమ్మెల్యేలుగా జ్యోతక్క రాములు దంపతులు మండలాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేశారని అన్నారు. మండల కేంద్రంలో విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కొమిరెడ్డి రాములు దంపతుల విగ్రహ సాధన కమిటీని ఏర్పాటు చేశామని జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసి ప్రభుత్వపరంగా విగ్రహాల ఏర్పాటుకు సాధన కమిటీ పని చేస్తుం దని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రె టరీ బోయిని హనుమన్లు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కటకం గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు నరేష్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శశి, మాజీ ఉపాధ్యక్షుడు జవిడి రాజారెడ్డి, నాయకులు మారుతి, లోకేష్, శ్రీనివాస్ వినోద్, ధర్మరాజు, రాములు, సాయికుమార్, గంగారెడ్డి, భూమారెడ్డి, భూమయ్య తదితరులు ఉన్నారు

## రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



ప్రజాపక్షం / మల్లాపూర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రత్నాపూర్, కుస్తా పూర్ గ్రామాలలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గోంద రాజేందర్, నాయకులు సరికల మహిపాల్, శ్రీనివాసరెడ్డి, రవీందర్ రమేష్, ఆనంద్, కొండ్ర మహేందర్ తదితరులు ఉన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి అప్పగింత

చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి



ప్రజాపక్షం/చొప్పదండి:చొప్పదండి పట్టణానికి చెందిన మాచర్ల నరేష్, కట్ట శివరామకృష్ణులు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకోగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సిఇఐఆర్ పోర్ట ల్‌లో బాధితుల వివరాలను నమోదు చేసి బ్లాక్ చేయగా తాజాగా టెక్నాలజీ ద్వారా ఫోన్లు గుర్తించి మంగళవారం బాధితుడికి ఎస్సై నరేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ రెడ్డి మాట్లా డుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ లో నమోదు చేయాలన్నారు. తద్వారా ఫోన్ పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలన్నారు. ఈ సందర్భంగా టెక్ టీమ్ మహిళా కానిస్టేబుల్ శ్రీజను ఎస్ఐ అభినందించారు.

# అదనపు కలెక్టర్‌ను కలిసిన టిఎన్‌జిఒల సంఘ బాధ్యులు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: కరీంనగర్ జిల్లా అడిషినల్ కలెక్టర్(లోకల్ బాడీస్)గా మంగళవారం బాధ్యతలు స్వీకరించిన అశ్విని తనాజీ వాకడేను తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి పరిపాలనా వ్యవస్థలో అడిషనల్ కలెక్టర్ సుసంపన్నమైన అనుభవం ద్వారా స్థానిక సంస్థల అభివృద్ధికి దోహదపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులంతా, జిల్లాలో స్థానిక పరిపాలన వ్యవస్థలో అభివృద్ధి, పారదర్శకత, ప్రజలకు సులభంగా సేవలందించాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సంక్షేమం, సేవాపరంగా ప్రభుత్వ వ్యవస్థను బలోపేతం చేయడంలో సంఘం తరపు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి సంగం లక్ష్మణరావు, టిజిఓల సంఘం జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్, గద్దం సుధాకర్, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహాస్వామి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, జిల్లా టిఎన్జీవో నాయకులు ఇరుమల్ల శారద, విజయలక్ష్మి, లవకుమార్, కరుణాకర్, నారాయణ, శ్రీనివాస్, ఉమారాణి, శోభ, అశోక్, మధు, రవి, సోమయ్య, అనిత, మంజుల, సుగుణ, ఆశీష్ తదితరులున్నారు.

## డ్రాయింగ్‌లో విద్యార్థులకు మెమొంటోలు



ప్రజాపక్షం/చొప్పదండి: వేసవి సెలవుల్లో డ్రాయింగ్‌లో పాల్గొన్న రేవెల్లి పాఠశాల విద్యార్థులు సాకేత్, శ్రీష, వైశాలి,రిత్విక్, వర్షిని, సనేహలకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముల్కల కుమార్ మెమొంటోలను అందజేశారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా మే 1 నుంచి 30 వరకు రోజుకు ఒక చిత్రాన్ని పంపిస్తూ విద్యార్థులను డ్రాయింగ్ గీసేలా ప్రోత్సహించారు. హెచ్ఎం సిరిపురం ఆనందం మాట్లాడుతూ విద్యార్థులు ఖాళీ సమయాన్ని ,సెలవులను సృజనాత్మకత ఆలోచనల పెంపుకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో అంతర్గత నైపుణ్యాల పెంపుకు కృషి చేసిన ఉపాధ్యాయులు ముల్కల కుమార్‌ను హెచ్ ఎం, ఉపాధ్యాయులు సుమలత, సత్యవతి, రాజిరెడ్డిలు అభినందించారు.

## రామగుండంలో 'హర్కార' పుట్టినరోజు వేడుకలు



ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం పట్టణంలోని తబితా బాలల సంరక్షణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్‌రావు పుట్టినరోజు వేడుకలను యూత్ కాంగ్రెస్ రామగుండం నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు ఎండి.వాజీద్‌ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి చిన్నారులకు పండ్లు, మిఠాయిలు పంచారు. అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా వాజీద్‌ఖాన్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని అమ్మ పరివార్ స్వచ్ఛంధ సేవా సంస్థలో వృద్ధులు, దివ్యాంగులకు అన్నదానం చేపట్టారు. నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కిడ్నీ డయాలిసిస్ రోగులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగుండం మండల మాజీ అధ్యక్షుడు అర్కుటి రాజమల్లుయాదవ్, నాయకులు నామాల కుమారస్వామి, అరుముళ్ల సదానందం, జావీద్‌ఖాన్, సల్మాన్, రియాజ్, నాయబ్, అస్లాం, ఖలీమ్ గౌస్, జలీల్, నరేష్, సాగర్, సతీష్‌లు పాల్గొన్నారు.

**అంతర్గాంలో..**



ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్‌రావు జన్మదిన వేడుకలను మండల యువ నాయకుడు మండల నరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కోసి మిఠాయిలు పంచారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. వేణుగోపాల్‌రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అంతర్గాం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల కిరణ్జయ్య, ఎండి.వాజిద్ ఖాన్, కాంగ్రెస్ అనుబంధ ఫిషరీస్ విభాగం పెద్దపల్లి జిల్లా చైర్మన్ పల్లికొండ శ్యామ్, నాయకులు ఎండి.దస్తగిరి, కొత్తపల్లి నరేష్, నంది శ్రీధర్, ప్రదీప్, దీపక్, వినోద్‌లు పాల్గొన్నారు.

## ఆదర్శ అంగన్‌వాడీలో పోషకాహారంపై అవగాహన



ప్రజాపక్షం/రామగుండం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని మూర్మూర్ ఆదర్శ అంగన్వాడీ కేంద్రంలో పోషణ వాటిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. పెద్దపల్లి సీడీపీవో వేణుగోపాల్ రావు అధ్యక్షతన ఐసీడీఎస్ రామగుండం ప్రాజెక్టు సీడీపీవో అలేఖ్య పటేల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం గురించి వారు వివరించారు. ప్రతిఒక్కరూ తమ పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలన్నారు. ఆటపాటలతో తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో బోధన చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం మూర్మూర్, ఎల్లంపల్లిలోని మూడు ఆదర్శ అంగన్వాడీ కేంద్రాల ఆవరణల్లో తల్లులు, పిల్లల పోషకాహారం కోసం ఆకుకూరల విత్తనాలను నాటారు. 30 మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అంతర్గాం సెక్టార్ సూపర్‌వైజర్ అంజలి, డీసీ అనిల్, అంగన్వాడీ ఉపాధ్యాయినిలు పెండ్యాల విమల, కమ్మల గాయత్రి, భారతి, కవితరాణి, కృష్ణకుమారి, స్వప్నరాణి, ఆశ వర్కర్లు, తల్లుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు భరోసా విడుదలపై సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

### మాజీ ఎంపిటిసి వాసాల రామస్వామి

ప్రజాపక్షం/జమ్మికుంట:రైతు భరోసా నిధు లు విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ ఎంపిటిసి వాసాల రామస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరాలతో సంబంధం లేకుండా రైతులు సాగు చేసిన అన్ని ఎకరాలకు ప్రభు త్వం ఎకరాకు 6 వేలు చొప్పున సోమవారం రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొని నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుత పంట సాగు ప్రారంభించిన రాష్ట్రవ్యాప్త రైతులకు ఈ పెట్టుబడి సహాయం ఎంతో లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

## భూ సమస్యల కోసమే రెవెన్యూ సదస్సు



ప్రజాపక్షం/జమ్మికుంట: జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికై మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో మొత్తం 269 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై స్వీకరించడం జరిగిందన్నారు. గ్రామాల్లో జరిగే భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలన్నారు. నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు సత్యనారాయణ, శంకర్, ఎంపిఎస్‌వో, రమేష్, సర్వేయర్ మనోజ్ రావుతో పాటు రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుపై అధికారుల సర్వే



ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకాలనీలో ఒక కిలోమీటర్ పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లేకపోవడంతో అక్కడి పిల్లలు ఇతర ప్రాంతాల్లో ఉన్న బడులకు ఆటోల్లో ఛార్జీలు పెట్టుకొని వెళుతున్న విషయమై స్థానికురాలు బి.లక్ష్మి ప్రజావాణి ద్వారా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, డిఇఒ ఆదేశాల మేరకు మంగళవారం రామగుండం మండల విద్యాధికారులు హౌసింగ్‌బోర్డుకాలనీకి వెళ్లి పాఠశాల ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కాలనీలో ఉన్న జనాభా, 1 నుంచి 5వ తరగతి వరకు ఎంత మంది విద్యార్థులు ఉన్నారనే వివరాలను సేకరించినట్లు క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు రామ్‌కుమార్, వెంకటేశ్వర్లు, గౌస్, శ్రీలతలు తెలిపారు. రెండు రోజులపాటు కాలనీలో పర్యటించి తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. పాఠశాల ఏర్పాటుకు సంబంధించి సర్వే నివేదికను మండల విద్యాధికారికి అందజేసినట్లు వారు తెలిపారు.

## మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి విరాళాల సేకరణ



ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో గల శ్రీ శ్రీ ఆది మల్లికార్జున స్వామి దేవాలయ పున నిర్మాణానికి విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ అమ్ము ఓదెలు (వినోద్ కుమార్) ఉపాధ్యక్షుడు తాత పెద్దరాయమల్లు తోపాటు కుర్మ గొల్ల,యాదవ సంఘం కులస్తుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. శ్రీఆది మల్లికార్జున స్వామి ఆలయ పున నిర్మాణానికి ముత్తారం మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలకు చెందిన గ్రామస్తులు ఆలయ పున నిర్మాణానికి సహకరిస్తామంటూ తమవంతుగా విరాళాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అమ్ము ఓదెలు మాట్లాడుతూ ఆది మల్లికార్జున స్వామి దేవాలయం పున నిర్మాణానికి దాతలు అందరు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కుర్మా గొల్ల, యాదవ సంఘం నాయకులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పని చేయాలి



ప్రజాపక్షం / మల్లాపూర్ : కొద్ది రోజుల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలిచి సత్తా చాటేలా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని మండల ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ కళ్యాణ మండపంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ కొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు మండల కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటుచేసి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా గుయ్యా మల్లేష్ (గుండంపల్లి), లవంగా శివకుమార్ (మల్లాపూర్), వాటికి తిరుపతి (ముత్యంపేట), గుండు భూమా గౌడ్ (ఓబులాపూర్), ప్రధాన కార్యదర్శిగా దేశెట్టి కిరణ్ (రాఘవపేట)సరికెల నరసయ్య (కుస్తాపూర్) ఆకుల సతీష్ (వేంపల్లి) లతోపాటు మండల కార్యవర్గ సభ్యులను బీజేవైఎం, ఓబీసీ మోర్చా, ఎస్టీ మోర్చా, ఎస్సీ మోర్చా, కిసాన్, మోర్చా మహిళా మోర్చా, ఐటి సెల్ మండల ఇన్చార్జిలను ఎన్నుకున్నారు. నూతనంగా నియామకమైన నాయకులు తమ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి , పట్టణ శాఖ అధ్యక్షుడు ముష్కరి రాజ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు డబ్బా రాజారాం, రాములు తదితరులు ఉన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని అన్నారు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు ర్యాంప్ ప్రాజెక్టుపై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సులో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యతతో కుట్టేందుకు ఒక్కో మహిళా సభ్యురాలి పై రోజుకు 200 రూపాయలు ఖర్చు చేస్తూ 10 రోజులు ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించి మహిళలకు శాశ్వతంగా కుట్టు పని ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మనం అన్ని రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు.ర్యాంప్ ప్రాజెక్టు క్రింద ఎం.ఎస్.ఎం.ఈ రంగంలో చిన్నచిన్న వ్యాపారాల ఏర్పాటు కోసం, వాటి నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సహాయక సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక రంగంలో ఎదిగేందుకు వినూత్నంగా కృషి చేయాలని అన్నారు. జూన్ 20 నుంచి రాఖీల తయారీ చేయడం పై శిక్షణ అందిస్తామని, దీని వల్ల రాబోయే రోజుల్లో మంచి వ్యాపార అవకాశాలు ఉంటాయని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల మార్కెట్ చాలా పెద్దగా ఉంటుందని అన్నారు. కిరాణా షాపు, గిర్ని సెంటర్ ఏర్పాటు వంటి బిజినెస్ ఏర్పాటు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి పార్టీకి తీరని లోటు



**ప్రజాపక్షం/ముత్తారం :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెల్కల కాంతయ్య మృతి పార్టీకి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెల్కల కాంతయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ వెంట ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య,వేల్పూరి సంపత్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర మల్లయ్య,మాజీ ఎంపీటీసీలు నెత్తెట్ల భారతలక్ష్మికొమురయ్య,బండ సమ్మయ్య,కాంగ్రెస్ నాయకులు మేకల ఓదెలు ,చెల్కల ఓదెలు,చెల్కల సుకుమార్,సంగెం వెంకట్రాజం, బత్తుల రాజయ్య,మల్లయ్య,చెల్కల కిషన్,ఇట్టం గట్టయ్య,నెత్తెట్ల శ్రావణ్,ఒల్లేపు మొగిలి,సిరారపు నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

## డాక్టర్ అమరేందర్ రావు



**ప్రజాపక్షం/ముత్తారం :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యుడు అమరేందర్ రావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో నిర్వహించిన వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు దృశ్య డయోరియా ప్రాబల్యే అవకాశం ఉన్నందున స్టాఫ్ రియా కంపెనీ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్, జింక్ కార్నర్ డిపోలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ టిఆర్ఎస్ అనేది ద్రవాలు, లవణాలను తిరిగి నింపడం ద్వారా మితమైన నిర్జలీకరణం, అతిసారా చికిత్సకు సహాయపడుతుందన్నారు. జింక్ అనేది శరీరానికి అవసరమైన ఒక పోషకం, ఇది రోగ నిరోధక శక్తిని మెరుగుపరచడానికి సహాయ పడుతున్నన్నారు. పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేసీమని, సూపర్వైజర్ రమాదేవి, స్టాఫ్ నర్స్ సాట్ల రవళి, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, ఫార్మసిస్ట్ జగదీష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సిద్ధం కావాలే

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** గత ఏప్రిల్ మాసంలో వరంగల్ జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సక్సెస్‌ను స్పూర్తిగా తీసుకుని ప్రతీ కార్యకర్త స్థానిక సమరానికి సిద్ధం కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభను ఏ విధంగా సక్సెస్ చేశామో అదే రీతిలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని అన్నారు. సభను సక్సెస్ చేయడంలో కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకుడికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.వచ్చే మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, ఈ క్రమంలో గ్రామాల్లోని నాయకులు సంసిద్ధం కావాలన్నారు. ముఖ్యంగా గత 17నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న విదానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందనే విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు దశా దిశా నిర్ధేశం చేశారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఒక ప్రస్థానం బుక్‌ను ఆయన ఆవిష్కరించి కార్యకర్తలు నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సల్పాల రాజయ్య అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరామర్శించి, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మృతుడి కుటుంబాన్ని ఓదార్చారు .మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్కం ప్రభాకర్,ఆకోజ్ అశోక్ చారి, సల్పాల తిరుపతి,బైరి రాజు తో పాటు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్‌తో బర్రె మృతి



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని అల్లాడి రవీందర్ రావు చెందిన బర్రె మంగళవారం విద్యుత్ షాక్ గురై మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఓడేడ్ గ్రామానికి చెందిన పశువుల కాపరి ఓడేడ్ మానేరు అవతల ఒడ్డు అ యినా చిట్యాల మండలం కాల్వపల్లి గ్రామ శివారులో పశువులను మేత మేపుతుండగా సమ్మక్క గద్దెల వద్ద ఉన్న విద్యుత్ మోటర్ వైర్లకు బర్రె తగలడంతో పశువు అక్కడికక్కడే మృతి చెందిందని బాధితుడు రవీందర్ కుమారుడు హరీష్ రావు తెలిపారు. చనిపోయిన బర్రె విలువ 60000 ఉంటుందని అన్నారు. ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించితమనుఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

# ప్రైవేట్ కళాశాల కబ్జా చేసిన అసైన్డ్ భూమి స్వాధీనం

## సిసిఎల్ఎ కార్యదర్శి మకరందుకు ఎఐఎఫ్‌బి ఫిర్యాదు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ మండలంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ విద్యా సంస్థ యాజమాన్యం కబ్జా చేసిన అసైన్డ్ భూమిపై సమగ్ర విచారణ చేయాలని, అట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని భూమి లేని పేదలకు పంచాలని హైదరాబాద్‌లోని ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్ఎ) కార్యదర్శి ఐఎఎస్ మకరందు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎఐఎఫ్‌బి జిల్లా ప్రధానకార్యదర్శి బండారి శేఖర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ అసైన్డ్ భూములు కబ్జాకు గురైతే ప్రజా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. కావున తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ రెవెన్యూ పరిధిలో 574, 576 సర్వే నెంబర్లలో దళితులకు ప్రభుత్వం అసైన్డ్ భూమిని కేటాయించిందని, అసైన్డ్ భూములను మండలంలోని ఓ ప్రైవేట్ విద్యాసంస్థ ప్రతినిధులు 11.23 గుంటల భూమిని కొనుగోలు చేయగా 3.36 గుంటల భూమిని లీజుకు తీసుకున్నారని తెలిపారు. వాస్తవానికి అసైన్డ్ భూమిని కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని, అసైన్డ్ భూములను ఎవరైనా కొనుగోలు చేసినా, కబ్జాలు చేసినా భూమి బదలాయింపు చేసిన పిఓటి చట్టం 1977 ప్రకారం జైలు శిక్షలు వేయాలని, కబ్జా చేసిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారం సబ్ రిజిస్ట్రార్‌లకు లేదని హైకోర్టు తీర్పులు, అసైన్డ్ చట్టాలు తెలుపుతున్నాయని పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండల రెవెన్యూ అధికారులు సదరు సంస్థ ప్రతినిధులకు నోటీసు జారీ చేసి భూమిని స్వాధీనం చేసుకున్నట్లు 2007లోనే రికార్డుల్లో చూపారని, ఆ తర్వాత హైకోర్టును ఆశ్రయించగా తహసీల్దార్ ఆర్డర్ సరైందేనని చెప్పడం ఆర్డీవో కోర్టును ఆశ్రయించినా 2008లో సంస్థ ప్రతినిధులకు చుక్కెదురైందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ కోర్టును ఆశ్రయించగా 2010లో కింది కోర్టుల తీర్పునే సమర్ధించడంతో అక్కడ ప్రైవేట్ సంస్థ ప్రతినిధులకు భంగపాటు ఎదురయ్యిందని పేర్కొన్నారు. అసైన్డ్ భూమిని రెగ్యులరైజ్ చేసుకునేందుకు సంస్థ ప్రతినిధులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రెగ్యులరైజ్ చేయవద్దని డిమాండ్ చేశారు. అధికారులు అసైన్డ్ భూమిని స్వాధీనం చేసుకోకపోగా ఫిర్యాదులొచ్చినా అటువైపు కన్నెత్తి చూడకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సదరు కబ్జా చేసిన అసైన్డ్ భూమిని తిరిగి నిరుపేదలైన దళితులకు ఇవ్వాలని, లేని పక్షంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు.

# ఇజ్రాయెల్ మృతుడి కుటుబానికి పరామర్శ



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల పట్టణం 36వ వార్డుకి చెందిన రేవెల్ల రవీంధర్ ఇటీవల ఇజ్రాయిల్ దేశంలో మరణించగా వారి కుటుంబసభ్యులను మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మ ణ్‌కు మంగళవారం పరామర్శించారు. మృతదేహాన్ని త్వరగా ఇండియాకు తెప్పిండానికి స్థానిక ఎంఎల్ఎ డా.ఎం సంజయ్‌కుమార్, ఎన్నారై అడ్వైయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ల దృష్టికి తీసుకెళ్లామని ఆడువాల లక్ష్మ ణ్ తెలిపారు. ఇజ్రాయిల్ ఇరాన్ దేశాలలో మధ్య యుద్దం జరుగుతున్న నేపథ్యంలో విమాన రాకపోకలకు కొంత ఇబ్బంది ఉన్నా...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో ఇండియన్ ఎంబసీ సహకారంతో మృతదేహాన్ని త్వరగా ఇండియాకు తెప్పిస్తామని వారు హామీ ఇచ్చిరని తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన పోలీసులు

**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి మండలంలోని పిప్పర్‌గొంది గ్రామానికి చెందిన రాథోడ్ దిలీప్ పోగొట్టుకున్న రియల్‌మీ మొబైల్‌ను పోలీసులు తిరిగి అప్పగించారు. దిలీప్ తన ఫోన్ పోయినట్లు వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోయినా లేదా దొంగిలించబడినా వెంటనే స్పందించి సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. అలా చేస్తే మొబైల్‌ను ట్రేస్ చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ మొబైల్‌ను గుర్తించడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్‌ను ఎస్ఐ అభినందించారు.

## మున్సిపాలిటటీ ఆస్తి పన్నుల భువన్ సర్వే :కమిషనర్

**ప్రజాపక్షం / మందమర్రి :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగం గా ఆస్తి పన్నుల భువన్ సర్వేను జూన్ 18 నుండి ఆగస్టు 1 వరకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల వద్దకు వస్తున్న వార్డు అధికారులకు బిల్లు కలెక్టర్లకు సహకరించాలని అలాగే వ్యాపార వాణిజ్య సముదాయాల నిర్వహణ దారులు వారు వారి షాపుల యొక్క ట్రేడ్ లైసెన్సులను వెంటనే తీసుకోవాలని లేనిపక్షంలో షాపులను తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారము మూసివేయడం జరుగుతుందని తెలిపారు.

## అమ్మ మాట అంగన్వాడీ బాటలో అక్షరాభ్యాసం..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:** మూడేళ్లు పైబడిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఐసీడీఎస్ ఖానాపూర్ ప్రాజెక్టు సీడీపీఓ నాగలక్ష్మి కోరారు.మంగళవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం సత్తనపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్.సీడీపీఓ నాగలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో మూడు నుంచి ఐదు ఏళ్లలోపు పిల్లలందరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లలందరికీ అక్షరాలు,అంకెలు,ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించనున్నట్లు పేర్కొన్నారు.కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రత పాటించి,కిచెన్,గార్డెన్ లను అభివృద్ధి చేసుకోవాలని ఏడబ్ల్యూసీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత ఎంపీఓ చిక్యాల రత్నాకర్ రావు,ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీలత,పంచాయతీ కార్యదర్శి,చిన్నారుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## కోయవాగు అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా 'అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట' అ నే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మంగళవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. అనంతరం కిషోర బాలికలకు పౌష్టికాహారం అందజేశారు. ఇందులో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి పిల్లలకు పాఠాలు, టైం ్ధం, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కపిల, రమ, విజయ, ఆయాలు భాగ్య, పుష్ప, తేది, చిన్నారులు, కిషోరబాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## అతిసార నియంత్రణకు విస్తృత ప్రచారం




**ప్రజాపక్షం / మంచిర్యాల :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లాలో స్టాప్ డయేరియా (అతిసార నివారణ) కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. ఇందులో భాగంగా జూన్ 16 నుండి జూలై 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ఓఆర్ఎస్ కార్నర్లను ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం నస్పూర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కృపాబాయి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ సమత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. అనిత మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, ఓఆర్ఎస్ డ్రింక్, టాబ్లెట్లు ప్రతి గ్రామంలో అందుబాటులో ఉంచబడతాయని, ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంట్లో రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచుతామని ఆమె తెలియజేశారు. ఓఆర్ఎస్ ఎలా తయారు చేయాలి, ఎలా ఉపయోగించాలి అనే దానిపై కూడా అవగాహన కల్పించారు. పిల్లలలో అతిసార వ్యాధి నివారణకు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచడం గురించి తల్లులకు తెలియజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, సిహెచ్ఓ రమేష్, వెంకట్, సునీల్, వైద్య సిబ్బంది, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో అద్భుతాలు సాధించవచ్చు



**ప్రజాపక్షం / తిర్యాణి :** అంగవైకల్యం అనేది శరీరానికే తప్ప మనసుకు కాదని, దృఢమైన ఆత్మవిశ్వాసంతో ఎవరైనా అద్భుతాలు సాధించవచ్చని తిర్యాణి మండల అటవీశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో జరిగిన ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ఉద్దేశించి శ్రీనివాస్ మాట్లాడుతూ, అంగవైకల్యం ఉందని ఎవరూ కూడా ఇంట్లో ఉండకుండా, భవిత కేంద్రంలో చేరి విద్యను అభ్యసించాలని ప్రోత్సహించారు. విద్యను అభ్యసించడం ద్వారా వారు తమ జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోగలరని తెలిపారు. అనంతరం జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ కె. మాధుకర్ మాట్లాడుతూ, భవిత కేంద్రంలో ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. అంజయ్య, ఐఇఆర్‌పిలు సుమన్, కుమార్, సిఆర్‌పిలు, జడ్‌పి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అంధుల పాఠశాలలో అడ్మిషన్‌కు దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం / నస్పూర్ :** ప్రభుత్వం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నడపబడుతున్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని కరీంనగర్ ప్రభుత్వ అంధుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి నుండి 5 వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం, 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు తెలుగు మాధ్యమాలలో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల వయసు 6 నుండి 14 సం.ల మధ్య వయస్సు కలిగి ఉండి, జిల్లా మెడికల్ బోర్డు చే జారీ చేయబడిన సదరం సర్టిఫికెట్ 40 శాతం నుండి 100 శాతం అంధత్వం కలిగిన బాలబాలికలు అర్హులని తెలిపారు. కరీంనగర్ జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన అంధ బాలబాలికలను వారి తల్లిదండ్రులు, ఆ గ్రామాల్లోని ఉపాధ్యాయులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు కరీంనగర్ లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా, మల్కాపూర్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో సంప్రదించవచ్చని, 9440550345, 9701190124, 9700457939, 9440338424 నంబర్లలో సదరం, ఆధార్ కార్డు, యుడిఐడి కార్డులు, వివరాలు పంపించాలని తెలిపారు.

## భవిత సెంటర్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** మండలంలోని ఎలకపల్లి గ్రామంలో భవిత సెంటర్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సమ్మిళిత విద్యా పై చైతన్యం కల్పించడంతో పాటు బాలిక విద్య దినోత్సవాన్ని జరిపారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయనిర్మల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, సాధారణ పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాల పిల్లల (సిడబ్ల్యూఎస్ఎన్) కోసం ప్రభుత్వం అందిస్తున్న రీడర్, ఎస్కార్ట్, ట్రాన్స్‌పోర్ట్, ట్రైఫైండ్ వంటి అనేక అలవెన్సులు, సహాయాలను గురించి విద్యార్థులకు వివరించడం జరిగిందని తెలిపారు. సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లలను గిఫ్ట్ డే చిల్డ్రన్‌గా భావించి, వారిపై ఎలాంటి వివక్ష చూపకుండా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిజిహెచ్‌ఎం సుజాత, ఎలకపల్లి ఎంపిపి ఎస్‌హెచ్‌ఎం భాగ్యలక్ష్మి , ఎస్‌జిటి అశ్విని, ఐఇఆర్‌పి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న బ్యాంక్ అధికారికి సన్మానం

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** బదిలీపై వెళుతున్న బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్‌కు బ్యాంకు అధికారులు, సిబ్బంది సన్మానించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని కోసిని చింతగూడ బ్రాంచ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ ఇటీవల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మంగళవారం బ్యాంకు అధికారులు, సిబ్బంది సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా బ్యాంకులో అందరితో మమేకమై ఖాతాదారులకు విశేష సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ సూరజ్, అసిస్టెంట్ మేనేజర్ ప్రఫుల్, క్యాషియర్ ప్రమోద్, లోకల్ బ్యాంక్ ఆఫీసర్ రామకృష్ణ, బ్యాంకు సిబ్బంది దేవమ్మ, జగ్గారావు, శ్యామ్‌సుందర్, రాజు, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం / మందమర్రి :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. మందమర్రి పోలీసులు సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ట్రాఫిక్ పోలీసులు తమ విధులను విద్యార్థులకు వివరించడమే కాకుండా, వారితో కలిసి ట్రాఫిక్ నియంత్రణను పర్యవేక్షించారు. ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల ఎదురయ్యే నష్టాలు వంటి కీలక అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారులను గుర్తించి, వారికి విద్యార్థుల చేత మామిడి పండ్లను పంపిణీ చేయించారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏఎస్ఐ మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవాల్లో సింగరేణి పాఠశాల గర్వగీతం




**ప్రజాపక్షం / మందమర్రి :** స్థానిక సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల 50 ఏళ్ల స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన థీమ్ సాంగ్‌ను మంగళవారం మందమర్రి ఏరియా జిఎం దేవేందర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, థీమ్ సాంగ్ ద్వారా సింగరేణి పాఠశాలల విలువలు, విద్యా విధానం, సేవా ధ్యేయం విద్యార్థులకు స్పష్టంగా పరిచయమవుతాయి. ఇది గర్వకారణంగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. జిఎం కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కే. సునీల్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్ పటేల్, ప్రధానోపాధ్యాయులు జే. పురుషోత్తం, ఎడ్యుకేషన్ విభాగం సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. థీమ్ సాంగ్ విద్యార్థుల్లో ఉత్సాహం రేకెత్తించేలా, పాఠశాల గమనాన్ని ప్రతిబింబించేలా రూపొందించబడిందని నిర్వాహకులు తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్ల కోసం నిరుపేదల ఆదోళన..

**ప్రజాపక్షం/కడం :** కడెం మండలంలోని లింగాపూ ర్ గ్రామానికి చెందిన పలువురు అర్హులైన నిరుపేదలు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట,ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.ఆందోళనలో పాల్గొన్నవారు మాట్లాడుతూ,లింగాపూర్, గ్రామంలో నిజంగా అర్హత కలిగిన పేదలకు ఇండ్లు రాకుండా,ఇండ్లు,భూములు ఉన్నవారికి మాత్రం ఇళ్లను మంజూరు చేశారని విమర్శించారు.తమకు భూములు,ఇళ్లూ లేవని,తాము నిజమైన నిరుపేదలమని,అయినా జాబితాలో తమ పేర్లు లేకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఆందోళన సందర్భంగా ఎండ వేడిమిని తట్టుకోలేక ఓ మహిళ స్పృహ తప్పిన ఘటన కూడా చోటు చేసుకుంది. యం.పి ఓ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ధర్నా చేస్తున్న వారితో చర్చించినప్పటికి,ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఫోన్‌లో స్పందించిన కూడ వారు స్పష్టమైన హామీ ఇచ్చిన తరువాతనే ధర్నా విరమిస్తామని వారు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

**ప్రజాపక్షం/సోన్ :** నిర్మల్ డిసిసి క్యాంపు కార్యాలయంలో మంగళవారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు,ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదవానికి వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ బీమా రెడ్డి,ట్రాస్మా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్కల మధుకర్ రెడ్డి,గడ్డం స్వామి పెద్ద లక్ష్మణ్,సిహెచ్ గంగాధర్,మొహీనుద్దీన్,రాజనర్సింహా రెడ్డి,అంబేకర్ ప్రసాద్,గడ్డం నర్సారెడ్డి,లింగన్న,బర్మాదాస్,శివరాం అమృత్ ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఇటీవల అకాల మరణం చెందిన నిర్మల్ మున్నూర్ కాపు యువజన సంఘ సభ్యుడు అడప రమేష్(చిన్ని) కి మంగళవారం 50వేల రూపాయల చెక్కును నిర్మల్ మున్నూరు కాపు యువజన సంఘం తరపున వారి కుటుంబసభ్యులకు అందజేశారు.యువజన సంఘం అధ్యక్షుడు గంట రాకేష్,ప్రధాన కార్యదర్శి అరె చిరంజీవిలు మాట్లాడుతూ అడప రమేష్ గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాదితో బాధపడుతూ హైదరాబాద్ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అకాల మరణం అయన కుటుంబానికి తీరనిలోటని దిగ్భంతి వ్యక్త పరిచారు.అయన మృతికి రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.కుటుంబానికి ప్రగాఢ సానుబుతి తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం జాయింట్ సెక్రెటరీ పుదారి శివ.ప్రచారా కార్యదర్శి అడప.నవీన్,కందుల శేఖర్,బద్రి శేఖర్,పోగుల శేఖర్,గంద్రత్ శ్రీకాంత్,అధ్యక్షుడు కార్యదర్శి కార్యవర్గ సభ్యులు,కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు, ఎరువులు విక్రయించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



ప్రజాపక్షం / వాంకిడి : రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర విత్తనాలు, ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని నిల్వలు, రసీదు పుస్తకం, రిజిస్టర్లు, ఎరువుల గోదామును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం గుర్తించిన విత్తనాలు, ఎరువులను నిర్దేశించిన ధరలకు మాత్రమే రైతులకు విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణం ఎదుట ధరల పట్టిక, దుకాణంలోని నిల్వల వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు విక్రయించినప్పుడు రసీదు తప్పనిసరిగా జారీ చేయాలని, రైతులు కూడా విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రసీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంకిడి తహసీల్దార్ డి. కవిత, వ్యవసాయ అధికారి మిలింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణకు సత్వర నిర్ధారణే మార్గం



ప్రజాపక్షం / హాజీపూర్ : క్షయ వ్యాధి నివారణకు త్వరిత నిర్ధారణ ఎంతో కీలకమని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం హాజీపూర్ మండలంలోని ముల్కల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు వారాలకుపైగా దగ్గు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలని, జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో తెముడా పద్ధతిలో ఉచితంగా నిర్ధారణ పరీక్షలు అందిస్తున్నామని తెలిపారు. వ్యాధి నిర్ధారణైనవారికి ఉచితంగా చికిత్సతోపాటు ప్రతి నెలా వెయ్యి రూపాయల చొప్పున పోషణ భత్యం అందిస్తున్నట్లు వెల్లడించారు. క్షయ వ్యాధి ప్రధానంగా తుంపర్ల ద్వారా సోకుతుందని, మద్యం సేవించే వారు, పొగాకు నమిలే వారికి వ్యాధి వ్యాప్తి ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. పోషకాహారంతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవచ్చని సూచించారు. ఈ శిబిరంలో బిపి, షుగర్, హెచ్ఐవి, హెపటైటిస్ వంటి అవసరమైన పరీక్షలన్నీ నిర్వహించగా, ఎక్స్‌రే అవసరమున్నవారిని మంచిర్యాల్ ప్రభుత్వ ఆసుపత్రికి 102 వాహనంలో తరలించి పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లహరి, డాక్టర్ సాయి ప్రసన్న, డాక్టర్ సౌమ్య, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ సురేందర్, జిల్లా కోఆర్డినేటర్ మధు తదితరులు పాల్గొని సేవలు అందించారు.

## ఐదు లక్షల రోడ్డుకు ఇదే నాణ్యతా ప్రమాణం?



ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ : పెంచికల్‌పేట్ మండలంలోని చేడ్వాయి గ్రామం నుంచి కుమ్మరివాడకు వెళ్లే సిసి రోడ్ తయారీపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఏడాది ముందే అయిదు లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ రోడ్ ప్రస్తుతం నడవలేనంత స్థితికి చేరడంతో, ప్రభుత్వ విభాగాల పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగజ్‌నగర్, పెంచికల్‌పేట్ ప్రధాన రహదారి నుంచి కుమ్మరివాడకు చేరే సిసి రోడ్ పూర్తిగా పగిలిపోయి, ఆటోలు, ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి నెలకొంది. ఎడతెరిపిలేని గుంతలు, అడ్డదిడ్డంగా పగిలిన కాంక్రీట్ కారణంగా ప్రజలు నిత్యం ప్రమాదానికి లోనవుతున్నారు. ఇంత తక్కువ సమయంలో రోడ్ ధ్వంసం కావడం వెనుక కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. సరైన మేజర్‌మెంట్ లేకుండా, నాణ్యత ప్రమాణాలను తుంచేసి నిర్మించిన పనితనం ప్రజాధనాన్ని నాశనం చేసిందని వాపోతున్నారు. ఒక్కసారి వర్షం పడితే పొడవునా వరదమయ్యే రోడ్డులో ప్రయాణం అంటే చిన్నపాటి సాహసమేనని ఆవేదన చెందుతున్నారు. రోడ్డుకు గడువు శేషిస్తే కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్ చేస్తామని ప్రతీ సంధర్భంలో చెబుతున్న అధికారులు, ఇలాంటి పనుల విషయంలో మాత్రం మౌనం పాటించడం వెనుక ఏదైనా ప్రయోజనముందా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పనుల పరిశీలన జరిపే ఇంజినీరింగ్ శాఖ ఏమైందో? పంచాయతీ అభివృద్ధి విభాగం ఎక్కడ ఉందో? అనే సందేహాలు కలుగజేస్తోంది. ప్రతిరోజూ ఈ మార్గంలో వాహనాలు నడపాల్సినవారికి ఇది నరకయాత్రగా మారిందని బాధితులు వాపోయారు. “ఒకేసారి ఎంత ఖర్చయినా సరే, పునర్నిర్మాణం చేసి మాకు గమనయోగ్యమైన మార్గం కావాలి” అని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేదంటే ప్రజాసంఘాల సమన్వయంతో ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం మా బాధ్యత

### సిజిఆర్ఆఫ్ చైర్మెన్ నారాయణ..



ప్రజాపక్షం/ఖానాపూర్ : విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకే విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక పనిచేస్తుందని సిజిఆర్ఎఫ్ 2 నిజామాబాద్ చైర్ పర్సన్ నారాయణ అన్నారు.మంగళవారం పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఈఆర్వో ఆఫీస్ ముందు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక సిజిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఖానాపూర్,కడెం,పెంబి,దస్తురాబాద్,మామడ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో మాట్లాడారు.విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి సమస్యలు ఉన్న ముందుగా స్థానిక కార్యాలయాల్లో అధికారులకు విన్నవించాలని అయినప్పటికీ,పరిష్కారం కాని యెడల నిజామాబాదులోని 8 జిల్లాలకు సంబంధించిన సిజిఆర్ఎఫ్ కార్యాలయంలో గల కన్స్యూమర్ ఫోరంను ఆశ్రయించవచ్చని తెలిపారు.విద్యుత్తు మోటారు వినియోగించే ప్రతి రైతు తప్పనిసరిగా కెపాసిటర్ ను ఏర్పాటు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు.ఈ సదస్సులో తొమ్మిది దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎంఎ వకీల్ తోపాటు నాయకులు నాయిని సంతోష్,ఎల్ఆర్ ఉపాలి,తదితరులు పలు సమస్యలపై వేరు వేరుగా అధికారులకు వినతి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం టెక్నికల్ మెంబర్ రామకృష్ణ,ఫైనాన్స్ మెంబర్ కిషన్,ఎస్ఈ సుదర్శనం,డి.ఈ ఈ నాగరాజు,ఏడిటి శ్రీనివాస్,ఏఈ రామ్ సింగ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా గుణాత్మక విద్య

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ప్రభుత్వ విద్యా సంస్థల ద్వారా విద్యార్థులకు విలువలు కలిగిన గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ ప్రాంత బాలికల కొరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2025 సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అడ్మిషన్లు పొందాలని, వివరాలకు 7995010674 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. జి. అనూష, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనానికి మస్కాపూర్ విద్యార్థుల ఎంపిక

### ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు..




**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికకావడం హర్షణీయమని మస్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు అన్నారు.మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల ప్రశంస కార్యక్రమం లో మాట్లాడుతూ 8వ తరగతికి చెందిన నాయిని నిశిళ,నల్ల అభినయ్,కుంటాల నిషిత్,దొమ్మటి దీప్తి ఎంపిక కావడం సంతోషదాయకం అన్నారు.నిర్మల్ డివిజన్ పరిధిలో ఎంపికైన నల్గురు మస్కాపూర్ కు చెందినవారే కావడం గర్వకారణం అన్నారు.విద్యార్థులు శ్రద్ధగా చదువుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొంటి శంకర్,కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్,వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్,రాపర్తి కిషన్ ప్రసాద్,బాదెల్ల రవికుమార్,గడుప దీప్తి,దొమ్మట శోభారాణి,సయ్యద్ ఫరాజ్,మొహ్మద్ షపీ,పుప్పాల స్వప్న,రమేష్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ నాన్న లేని అనాధ అమ్మాయికి పుస్తకాల పంపిణీ..



**ప్రజాపక్షం/బైంసా :** జై జవాన్ సేవ సమితి ఆధ్వర్యంలో ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావ్ పటేల్ చేతుల మీదుగా అమ్మ నాన్న లేని అనాధ అమ్మాయి లావణ్యకు చదువు సంబందించిన బాధ్యత మొత్తం పుస్తాకాలు దుస్తులు స్కూల్ ఫీజు అందించడం జరిగింది.అలాగే జై జవాన్ సేవ సమితి లోగో ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించాడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై జవాన్ సేవ సమితి అధ్యక్షుడు మల్లేష్,ఉపాధ్యక్షుడు,తోట లింగురామ్, కోశా ధికారి భీమా శంకర్ ప్రధాన కార్యదర్శి దిలీప్,సెక్రటరీ ప్రవీణ్, జైంట్ సెక్రెటరీ వెంకటేశ్ కమిటి మాజీ సైనికులు కమిటి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అవినీతి కుటుంబ పాలన : ఎమ్మెల్యే ధన్‌పాల్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** బిఆర్ఎస్ అవినీతి కుటుంబ కాంగ్రెస్ అబద్ధాల పాలన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం హైదరాబాద్ ప్రజాసమస్యల పరిష్కారానికి బీజేపీ భరోసాలో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అందుబాటులో ఉండి ప్రజాసమస్యలు తెలుసుకోవటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు, 5 డిక్లరేషన్లు, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిందన్నారు. అధికారంలోకి రావడం కోసం అన్నదాతలకు అనేక హామీలిచ్చిందని 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి కేవలం 45 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ ముందు 42 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధ కల్పించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్ వ్యవహారంలో సిబిఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**ప్రజాపక్షం/సోన్:** మండలం కేంద్రంతో పాటు సిద్ధులకుంట,మాదాపూర్,సంఘంపేట్,న్యూవెల్మల్ గ్రామాలలో మంగళవారం ఇందిరమ్మ ఇల్లు,సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి భూమి పూజచేసి ప్రారంభించారు. వివిధ గ్రామాలలోని ఇందిరమ్మ ఇళ్ల మంది లబ్ధిదారులకు మంజూరు ప్రతాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివో రాజేశ్వర్,డి.ఈ. తుకా రం,ఎంపీడీవో సురేష్,మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,నాయరులు సత్యనారాణయణ గౌడ్, సరికెల గంగన్న మండల అధ్యక్షులు మార గంగారెడ్డి,మహిపాల్‌రెడ్డి, తెలుగు విజయ, సాగర్,శ్రీనివాస్,వీడీసీ చైర్మన్ జిలకర వేణు,రైటర్ బట్టు గంగాధర్ వివిధ గ్రామాల ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులను విస్మరించడం తగదు..

**ప్రజాపక్షం/బైంసా :** గ్రామీణ ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తున్న ఆర్ఎంపి,పిఎపీలను విస్మరించడం తగదని బైంసా డివిజన్ అధ్యక్షుడు మోహన్ అన్నారు.మంగళవారం నిర్వహించిన ఆర్ఎంపీల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు తక్షణమే గ్రామీణ ఆర్ఎంపీ శిక్షణను అందించి ఉపాధి మార్గాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి కి చెందిన ఆర్ఎంపి అశోక్ రాజుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో బైంసా మండలం ఆర్ఎంపీ అసోసియేషన్ కార్యదర్శి సునీల్,కపిల్, అశోక్,పోశెట్టి,సీనియర్ ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

## స్కావెంజర్లు చేసే పని సమాజానికి ఎంతో విలువైంది



**ప్రజాపక్షం/ఎడపల్లి:**స్కావెంజర్లు చేసే పని సమాజానికి ఎంతో విలువైందని, వారి కృషిని ప్రతీ ఒక్కరూ అభినందించాలని ఎంఈఓ గాలప్ప అన్నారు. పారిశుద్ధ్య ప్రాముఖ్యతను తెలియచేస్తూ, స్కావెంజర్లకు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ గాలప్ప మంగళవారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గాలప్ప మాట్లాడుతూ.. పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు పరిసరాల శుభ్రత కూడ విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమని అన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి హెడ్‌మాస్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ సమాజ ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్లు, స్కావెంజర్లు, క్లస్టర్ హెడ్మాస్టర్ జోన్స్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి,బోనాపిక్స్ కలిపిన బాటిల్స్ కలకం



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** మత్తు కు యువత ఎన్ని రకాలుగా బానిస అవ్వాలో అన్ని రకాలుగా అవ్వచ్చు అని ఖానాపూర్ మండలంలో కొందరు యువకులు వాడే మత్తు పదార్థాలు చెబుతున్నాయి.మద్యం,గుట్కా,గుడుంబా,గంజాయి ఇలాంటి వాటినే మనం తరచుగా వింటూ ఉంటాం కానీ కొత్తగా బాటిల్ షాట్ అంటూ మరో కొత్త మత్తు మందు మాట వింటున్నాం,కొద్దిరోజుల క్రితం పట్టణంలో గల బస్టాండ్ ఆవరణలో గల మరుగుదొడ్లు ,మూత్ర శాలలో వినియోగించి పడేసిన బోనాపిక్స్ ఖాళీ కవర్ల అలజడి మరువక ముందే ఈ కొత్త మత్తు మందు పరిచయం.యువత పెడ దారిన పడుతున్న అధికారులు,పోలీస్ వారు చూసీ చూడనట్టు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమో అర్థం కావడం లేదు అని ఈ విషయం తెలిసి పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలో అంబేద్కర్ నగర్ కాలనీకి కొంత దూరంలో సదర్మాట్ కాలువ పక్కన బాటిల్షాట్ తాగిన ఆనవాళ్లు కనిపిచాయి అని కాలనీవాసులు పేర్కొన్నారు.అర్ధరాత్రి అయిన అంబేద్కర్ విగ్రహం,వాటర్ ట్యాంక్ వద్ద అర్ధరాత్రి వరకు యువకులు ఉంటున్నారని,ఆ మత్తులో ఎవరు ఎవర్ని ఏమంటారో అని భయంగా ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం జిల్లా ఎస్పి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా చేస్తామని చెప్పారని కానీ ఖానాపూర్ పట్టణం,చుట్టుపక్కల గ్రామంలలో చిన్న చిన్న దుకాణాలు అర్ధరాత్రి వరకు మధ్యం విక్రహిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆ మత్తులో అర్ధరాత్రి బైక్ ల పైన వీధులలో తిరుగుతున్నారని,పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా నిగా పెంచి ఎలాంటి చెడు సంఘటనలు జరగకుండా చూడాలని మండల ప్రజలు అంటున్నారు.

## నిజాయితీని చాటుకున్న పారిశుద్ధ్య కార్మికులు



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** చెత్తలో రెండు లక్షల రూపాయల విలువచేసే బంగారు గొలుసు దొరికితే ఆ గొలుసును బాధితురాలికి తిరిగి ఇచ్చి తమ నిజాయితీని మునిసిపాలిటి పారిశుద్య కార్మికులు చాటారు. వివరాల్లోకి వెళితే నగరంలోని 24వ డివిజన్ గాయత్రీ నగర్‌లో ఉదయం సాదారణంగా చెత్తను ట్రాక్టర్‌లోకి లోడ్ చేస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. ట్రాక్టర్ డ్రైవర్ ఇమామ్, జవన్ కుమార్‌లకు చెత్తలో రెండు తులాల బంగారు గొలుసు కనిపించింది. పద్మగౌడ్ అనే మహిళ బంగారు గొలుసును పొరపాటున చెత్తలోకి వచ్చింది. ఆ గొలుసు ఆమెదే అనే నిర్ధారణకు వచ్చి, చెత్తలో దొరికిన రూ. 2 లక్షల విలువైన బంగారు గొలుసు ఆమెకు అందజేశారు. ఈ సందర్బంగా డ్రైవర్ ఇమామ్, జవాన్ కుమార్‌ల నిజాయితీకి కమీషనర్ అభినందనలు తెలుపుతు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల చెత్త సేకరణకు పనిచేసే కార్మికులను నిర్లక్ష్యంగా చూడకూడదని, వారు ఎంతో జవాబుదారీగా, మానవత్వంతో పనిచేస్తున్నారని అన్నారు. ఇది పారిశుద్య కార్మికుల నిజాయితీకి నిదర్శనం అని అన్నారు.

## వృద్ధ దంపతులకు బురిడికొట్టి బంగారు చైన్ ఆపహరణ..



**ప్రజాపక్షం/బైంసా :** బైంసాలో కుంటాల మండలంలోని అంబకంటి గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు రాజవ్వ,గోవింద్‌లకు ముగ్గురు ఆగంతకులు బురిడి కొట్టించి రెండు తులాల బంగారు చైన్ ను అపహరించుకుపోయిన సంఘటన చోటు చేసుకుంది.వృద్ధ దంపతులు తమ సమీప బందువు ఇంట్లో జరుగుతున్న శుభ కార్యక్రమంలో పాల్గొనేందుకు గాను మంగళవారం మధ్యాహ్నం వేళలో బస్సులో బైంసాకు వచ్చారు.స్థానిక పిప్రి కాలనీ బస్టాండ్ వద్ద బస్సు దిగి కాలనీ వైపు నడుచుకుంటూ వెలుతుండగా అక్కడి మార్గంలో ద్విచక్ర వాహనంపై కావు కాచి ఉన్న ముగ్గురు ఆగంతకులు వృద్ధ జంటను ఆపి తాము అధికారులమంటూ మాట్లాడారు. చోరిలు అధికమైన దృ ష్ట్యా బంగారు చైన్ మెడలో నుంచి తీసివేసి లోపల పెట్టుకోవాలంటూ సూచించారు.అగంతకులలో ఒకరు ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం తాను ధరించిన బంగారు చైన్, రెండు ఉంగరాలను తీసి ఇవ్వగా మిగతా ఇద్దరు అగంతకులు వాటిని పేపర్ పొట్లంలో వేసి ఇచ్చారు.వాటిని తీసుకొని వృద్ధ దంపతుల ముందు నుంచి మూడవ ఆగంతకుడు అక్కడి నుంచి నడుచుకుంటూ ముందుకు వెళ్లిపోయాడు. ఇది చూసిన వృద్ధ దంపతులు నిజమని నమ్మి అగంతకులు చెప్పినట్టే నమ్మి అగంతకులు చెప్పినట్టే చేసారు.వృద్ధురాలు రాజవ్వ తాను ధరించిన బంగారు చైన్ ను మెడలో నుంచి తీసివేయగా ఆగంతడొకరు తాను పేపర్ పోట్లంలో పెట్టి ఇస్తానని నమ్మించి వృద్ధురాలి నుంచి బం గారు చైనును తీసుకున్నారు.మరో అగంతకుడు వృద్ధ దంపతులను మాటల్లో పెట్టగా మిగతా అగంతకుడు బంగారు చైన్ ను దాచి పెట్టి ముందుగాను తాను సిద్ధం చేసి ఉంచుకున్న మట్టి పెట్టి చుట్టిన పేపర్ కవర ను అందించి సంచిలో వేసుకొ వాల్సిగా సూచించారు.దీంతో వృద్ధురాలు అగంతకులు అందించిన మట్టి పేపర్ కవరును సంచిలో వేసుకొని నడుచుకుంటూ బంధువుల ఇంటి వైపు వెళ్లింది.ఇదే సమయంలో ఆ గంతకులు బైక్ పై దూరం వెళ్లిన అనతరం వృద్ధుడు గోవింద్ పేపర్ పోట్లం తీసి బంగారు చైన్ వేసుకోవాల్సిందిగా భార్య రాజవ్వకు సూచించారు.వెంటనే వృద్ధురాలి పోట్లం విప్పి చూడగా అందులో బంగారు చైన్ కు బదులుగా మట్టి,చిన్న పాటి కంకర కనిపించడంతో ఖంగుతిని తాము మోసపోయినట్లు గుర్తించి లబోదిబోమన్నారు.రోదిస్తూ తాము మోసపోయిన వైనాన్ని బంధువులకు సమాచారం అందించారు.సంబంధిత సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు ఘటన స్థలికి చేరుకొని వృద్ధ దంపతుల నుంచి వివరాలు సేకరించారు.అగంతకుల ఆచూకి కోసం గాలింపు చర్యలను చేపట్టారు.

## మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసిన వినయ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌ను ఆయన నివాసంలో మంగళవారం వినయ్ కుమార్ రెడ్డి, మార చంద్రమోహన్‌ల ఆధ్వర్యంలో చేపూర్ గ్రామానికి చెందిన బట్టు నాగార్జున దుబాయ్‌లో తప్పిపోయిన విషయాన్ని వివరించారు. దానికి మహేశ్ కుమార్ గౌడ్ వెంటనే స్పందించి ప్రవాసి గల్ఫ్ ప్రజావాణి ఛైర్మన్‌కు వెంటనే విషయాన్ని చెప్పడంతో ప్రజా దర్బార్ వెళ్ళి గల్ఫ్ ప్రజా వాణిలో దుబాయ్‌లో తప్పిపోయిన బట్టు నాగార్జున గురించి ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్‌కె చిన్నారెడ్డి ఆద్వర్యంలో ప్రజాదర్బార్ ప్రజావాణి చైర్మన్ జి. చిన్నారెడ్డి తెలంగాణ గల్ఫ్ ఎన్ఆర్ఐ వైస్ ఛైర్మన్ భీమ్‌రెడ్డికి ఫిర్యాదుచేశారు. ఈ కార్యక్రమంలో తండ్రి గం గారాం, చేపూర్ గ్రామ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, ఓబిసి మండల అధ్యక్షులు ఆగాలా దివిటి శ్రీనివాస్, కంపదండి వినోద్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలి..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** దిలావర్‌పూర్ మండలంలోని సిర్గాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.దిగంబర్ పదవీ విరమణ మహోత్సవం సందర్భంగా ఎస్.టి.యు నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఎస్.భూమన్న యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సూమారుగా 50 వేల వరకు పదోన్నతులు,బదిలీలు చేపట్టి,ఉపాధ్యాయ లోకం మన్ననలు పొందింది,తదనంతరం రాష్ట్రంలో ప్రధానోపాధ్యాయులు,స్కూల్ అసిస్టెంట్ల ప్రమోషన్లతో రాష్ట్రంలో పాఠశాలలో ఎన్నో ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందడడంతో పాఠశాలలో ఖాళీలు ఏర్పాడ్డాయి.కావున ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు గుణాత్మక విద్య అందాలంటే ప్రభుత్వము వెంటనే పదోన్నతులు,బదిలీలను చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లక్ష్మ ణ్ ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్,చుక్కారావు,జిల్లా కార్యవర్గ సభ్యులు,మండల కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు..



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్,ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి.నేరడిగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు దయాకర్,మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు.ఆయనతోపాటు గ్రామ నాయకులు తదితరులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పనుల చంటి,రాజురెడ్డి,ఆడే వసంత్, బద్ధం పోతారెడ్డి,సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో టిఆర్ఎస్ బిజెపి నాయకుల చేరిక

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మండలంలోని హరిపూర్ (పల్లె) గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ బిజుగు నితిన్ రాజ్, బిజెపి నుంచి చిగుర్ల మల్లేష్‌తో పాటు పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీచేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై సోమవారం ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దు టూరు వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్సన్, చేపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మాజీ ఎంపిటిసిలు జన్నేపల్లి గంగాధర్, ఎల్క రంజిత్, విడిసి అధ్యక్షుడు బీరయ్య, అంకమల శంకర్, జోరిగె ధర్మయ్య, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు శిక్షణ కేంద్రాలను పెంచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్రంలో కోఆపరేటివ్ యూనియన్ సంస్థకు మరో మూడు శిక్షణ కేంద్రాలను పెంచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం కోఆపరేటివ్ యూనియన్ సంస్థకు హైదరాబాద్, వరంగల్ నందు రెండు శిక్షణ కేంద్రాలు ఉండగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమించబడిన తర్వాత నూ కోఆపరేటివ్ వ్యవస్థను బలోపేతం చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వానికి శిక్షణ కేంద్రాలు పెంచాలని విన్నవించటంతో రాష్ట్ర ప్రభుత్వం మరో మూడు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం డూము



శిక్షణ కేంద్రాలను మంజూరు చేసిన రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డికి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు, రాష్ట్ర కోఆపరేటివ్ సెక్రటరీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. త్వరలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో నిజామాబాద్‌లో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తామని, శిక్షణ తరగతులు నిజామాబాద్ లోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.



## మాజీ మంత్రి బాగారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి;రాజకీయ బీష్మ పితమహుడు ,మాజీ మంత్రి స్వర్గీయ ఎం భాగరెడ్డి 95వ జయంతి వేడుకలను మంగళ వారం జహీరాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మాజీ డిసిసిబి చైర్మన్ బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం జైపాల్‌రెడ్డి ఆద్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసారు. పట్టణంలో గల బాగారెడ్డి, విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన అందించిన సేవలను గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.బుచ్చిరెడ్డి, పాండురంగారెడ్డి, ఎస్ జగనాథ్, సుదీర్, బండారి ,శంకర్ రెడ్డి చంద్రకాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వైజనాథ్, విశ్వనాథ్, దుర్గయ్య, మల్లేష్, విశ్వనాథ్ స్వామి సూర్ రెడ్డి కార్తీక్ రెడ్డి, సతీష్ రెడ్డి, అప్పర్ దిల్దార్, శ్రీనివాస్ ,ప్రభాకర్, రాంరెడ్డి, మురళిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత యోగా శిబిరం



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో పతంజలి యోగా సమితి అద్యక్షుడు రాజేష్, జూజు ఆద్వర్యంలో ఉచిత యోగ శిభిరాన్ని ప్రారంభించారు. గత మూడు రోజులుగా యోగ శిబిరం కొనసాగుతుండగా మంగళవారం సంఖ్య పెరిగింది. జూజు మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 5.30 నుండి 7.30 గంటల వరకు సాయంత్రం 5.30 నుండి 7.30 వరకు యోగా శిబిరం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . యోగా,ప్రాణాయామం. ఆసనాలు, వేయడం ఆయుర్వేదికి జీవన విదానాన్ని పాటించడంలో చాలా వరకు రోగాలు మటుమాయం అవుతాయన్నారు. అందరికి కషాయం ,మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో నారాయణ రెడ్డి, కృష్ణా, రమేష్, బరూర్, దత్తాత్రి ముదిరాజ్, చక్రదర్ వెంకట్ రెడ్డి, మల్లికార్జున్, మదుసూదన్, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్‌చార్జీ మంత్రిని కలిసిన డిసిసిఅధ్యక్షురాలు ,పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: రాష్ట్ర గనుల కార్మిక శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ ని టిజిఐఐసి చైర్‌పర్సన్ డిసిసి అద్యక్షురాలు నిర్మల రెడ్డి నూతనంగా నియామకమైన పిసిసి ప్రధాన కార్యదిర్శి తోపాటు అనంత కిషన్ హైదరాబాద్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా మంత్రిగా జిల్లా ఇన్చార్జీ మంత్రిగా బాద్యతులు స్వీకరించిన వివేక్ వెం కట స్వామికి పుష్పగుచ్చమందించి శుభాకాంక్షలు తెలిపారు. పిసిసి కార్యవర్గంలో ప్రధాన కా ర్యదర్శిగా చోటు దక్కించుకున్న తో పాజీ అ నంత కిషన్ ను మంత్రి వివేక్ వెంకటస్వామి సన్మానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో జిల్లాలు అత్యదికంగా కాంగ్రెస్ పార్టీ విజ యం సాదించేలా కృషి చేయాలని సూచించారు.

# ఇల్లంతకుంట పోలీసు స్టేషన్‌కు ఏమైంది



ప్రజాపక్షం/ఇల్లంతకుంట: రాజన్న సిరిసిల్ల జిల్లాలోనే పెద్ద పోలీస్ స్టేషన్ ఇల్లంతకుంట, అటువంటి స్టేషన్ లో గత ఐదు సంవత్సరాలుగా ఎస్సై లు వస్తున్నారు, పోతున్నారు. 35 గ్రామ పంచాయితీలు ఉన్న ఈ పెద్ద మండలంలో విధులు నిర్వహించడం ఇబ్బందిగా ఉన్నట్టు సమాచారం. ఇప్పటి వరకు గడిచిన 5 సంవత్సరాలలో ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ కు 10 మంది ఎస్సై లు వచ్చి వెళ్ళారు. ఎవరూ వచ్చిన ఒక్క సంవత్సరం కూడా పూర్తిగా ఉద్యోగం చేయకుండా వెళ్లిపోవడం కొసమెరుపు, ఇల్లంతకుంట మండల పోలీస్ స్టేషన్ కి ఏమైంది అని మండల ప్రజలు గుస గుసలు పెడుతున్నారు. అయితే ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ కు పోస్టింగ్ తీసుకోవాలంటేనే జంకుతున్నారని సమాచారం. దీనికి ముఖ్య కారణం ఇసుక మాఫీయా, ఇంకొకటి రాజకీయ నాయకులు. ఇసుక మాఫీయా వల్ల ఉద్యోగానికి ఎసరు వచ్చిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. దానికి తోడు అధికారి పేరు చెప్పి దండుకునే పైరవీకారుల వల్ల కూడా తమకు తాముగా చెడ్డ పేరు తెచ్చుకున్నారు. ఇంకో విషయం ఏంటంటే రాజకీయ నాయకులు ఈ ఎస్సై వస్తే మాకు పనిచేస్తాడని తెచ్చుకున్న వారే, ఇతను మాకు వద్దు అని వెళ్లగొట్టిన సందర్భాలు ఉన్నాయి. పోలీస్ బదిలీ అయితే పోలీస్ స్టేషన్ కే వెళ్తాడు అనే సామెత ఉంది. దాన్ని నిజం చేస్తూ, మాకు కూడా ఈ బాధలు ఎందుకు అని వారికి వారే బదిలీ పెట్టుకొని వెళ్లిపోతున్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ ప్రజలతో ఫ్రెండ్లీ గా మెదులుతున్న పోలీసులకే ఈ బదిలీలు తల నొప్పులుగా మారాయి.

## టి.యు.సి.ఐ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి



ప్రాజాపక్షం/బైంసా: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ప ఇండియా (టియుసిఐ) రాష్ట్ర మహా సభలు జూన్ 21,22 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ మహాసభలకు జిల్లాలో బీడీ కార్మికులు బీడీ ప్యాకర్స్,నెలసరి ఉద్యోగులు,గ్రామపంచాయతీ,మిషన్ భగీరథ,ఆటో,అంగన్వాడీ,అశ, మధ్యాహ్న భోజనం హమాలి, భవన,ఇతర నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని,బైంసా పట్టణ కేంద్రంలో గల బీడీ ఫ్యాక్టరీ ఆవరణలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి కే.రాజన్న మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరు వేలు ఇవ్వాలనీ కనీస పెన్షన్ తొమ్మిది వేలు,కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మడం కార్మిక హక్కులను కాలరాయడం,పని భద్రత,గ్యారంటీ లేని పరిస్థితుల్లో నేటి కార్మిక హక్కులు మనవి మనకు దక్కాలంటే నిత్య పోరాటం చేయాలని 21,22 న నిజామాబాదులో జరుగు రాష్ట్ర మహాసభల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని,పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి.యు.సి.ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.బక్కన్న జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మ ణ్,రాములు దేవదాస్ లక్ష్మ ణ్ భోజన్న దేవదాస్,శంకర్,శేఖర్ సాయిలు,సత్యనారాయణ,లక్ష్మి ,ముత్తవ్వ,సునీత,గోదావరి,తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ అండదండలతో ఇసుక అక్రమ రవాణా..?

ప్రజాపక్షం/ముత్తారం : రాత్రి,పగలు అని తేడా లేకుండా అధికార పార్టీ అండదండలతో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది.? పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం గ్రామాల్లోని మానేరు వాగుల నుండి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు స్థానిక అవసరాల కోసం ఇసుక ఉచితంగా తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ దీనికి విరుద్ధంగా అధికార పార్టీ అండదండలతో మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సందరెల్లి, అడవి శ్రీరాంపూర్, పారుపల్లి గ్రామ శివారులోని మానేరు వాగులోకి తాత్కాలిక రోడ్లును ఏర్పాటు చేసుకొని రాత్రింబవళ్లు అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఎన్నో రోజుల నుండి మండల వ్యాప్తంగా సుమారు నాలుగు ప్రాంతాల్లో ఈ ఇసుక అక్రమ దందా కొనసాగుతోంది.

**పార్టీకి సంబంధం లేని అమాయకుల ట్రాక్టర్ల పట్టివేత**

ముత్తారం మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక దందా కొనసాగిస్తున్న అధికార పార్టీకి సంబంధించిన వారిని పార్టీ నాయకుల కనుసైగల్లో సంబంధిత శాఖల అధికారులు వదిలేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి..? అధికార పార్టీకి సంబంధం లేని అమాయకులు స్థానిక అవసరాల కోసం ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను మాత్రం సంబంధిత అధికారులు పట్టుకొని వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటూ జరిమాణం విధించడం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

**అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి**

అనుమతులు లేని మానేరు వాగుల నుండి ఇష్టారాజ్యంగా ఇసుకను తరలించే ఎంతటి వారైనా వారి ట్రాక్టర్లను పట్టుకొని శాఖపరమైన చర్యలు తీసుకోవాలని,అలాగే అక్రమ ఇసుక రవాణాలను అరికట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఇఒ రాధాబాయికి సన్మానం..



ప్రజా పక్షం/ వేములవాడ : శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి నూతన కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన రాధాబాయిని ఆలయ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం యూనియన్ అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనాలు అందించగా, మినిస్టీరియల్ సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం రాధాబాయి మాట్లాడుతూ, దేవస్థాన అభివృద్ధి, భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.నూతన ఈఓకి పూర్తి సహకారం అందజేస్తామని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని క్యాడర్‌లకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్



ప్రజాపక్షం / ధర్మపురి : విలువైన వస్తువు దొరికితే సంతోషించే ఈ రోజుల్లో తులం బంగారం దొరికితే నిజాయితీగా వెళ్లి పోలీస్ స్టేషన్‌లో అప్పగించి ఆటో డ్రైవర్ తన నిజాయితీ చాటుకున్నాడు. ధర్మపురికి చెందిన నూగూరి నగేష్ అనే ఆటో డ్రైవర్‌కు మంగళవారం బస్టాండ్ సమీపంలో తులం బంగారు గొలుసు దొరికింది. గొలుసును ఇంటికి తీసుకెళ్లకుండా ఎవరిదో పోయిందంటూ అట్టి గొలుసును ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో సిఐ రాం నర్సింహ రెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్‌ల సమక్షంలో అందజేశాడు. ఆటో డ్రైవర్ నిజాయితీపై పోలీసులు నగేష్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. గొలుసు పోగొట్టుకున్న వారిని విచారించి బాధితుడికి అప్పజెప్పగా సంతోషించాడు.